## 112. నీవు ఎవరినైనా తిట్టినట్లయితే, అతని కొరకు చేయు దుఆ

230. హ్రజత్ అబూ హురైర (రజి) ప్రకటిస్తున్నారు. ప్రవక్త ముహమ్మద్ (స) గారిని ఇలా దుఆ చేయుచుండగా విన్నాను:

٢٣٠– قال ﷺ : «اللَّهُمَّ فَأَيُّمَا مُؤْمِنٍ سَبَبْتُهُ فَاجْعَلْ ذٰلِكَ لَهُ قُرْبَةً إِلَيْكَ يَوْمَ الْقِيَامَةِ».

**అల్లాహుమ్మ ఫ అయ్యుమా మూమినిన్ సబబ్తుహు ఫజ్అల్ దాలిక లహూ ఖుర్బతన్ ఇలైక యౌమల్ ఖియామతి.**[3]

ఓ అల్లాహ్! నేను ఎవరయినా విశ్వాసిని దూషించి ఉంటే, అతని కొరకు నీ వద్ద ఖయామత్ రోజున నీ సామీప్యత పొందే సాధనంగా చేయుము. (బుఖారీ)

---

3. అల్ బుఖారీ అల్ ఫతహ్ 1/171 మరియు ముస్లిం 4/2007 మరియు పదం "వజఅలహా లహూ జకాతన్ వ రహ్మహ్" ముస్లింలోనిది.